# ఎవడికావాలి?

## —గంటి రమాదేవి

స్టవ్ వెలిగించి ఎసరు పెట్టాడు రఘురామ్మూర్తి అన్నం వుడుకుతూంటగా. ఆరోజు చెప్పవలసిన పాఠాలు తాలూకు పుస్తకాలు తిరగేశాడు ఫస్టు పీరియడ్ "బిజినెస్ ఆర్గనైజేషను" రెండవ పీరియడ్ ఖాళీ మూడు, నాలుగు "అడ్వాన్స్డ్ ఎకౌంటెన్సీ" మధ్యాహ్నం ఆఖరి పీరియడ్ "బ్యాంకింగ్"

అన్నం వుడికిన తర్వాత దింపి. బాణలి స్టౌ మీద పెట్టాడు. కొంచెం నూనెపోసి, తరిగిన వంకాయ ముక్కలు దానిలో వేశాడు కొంచెం సేపు వేగనిచ్చి కారం వేసి దింపేశాడు టైము తొమ్మిదవుతోంది

రఘురామ్మూర్తి కాలేజీలో లెక్చరరుగా చేరి నాలుగు నెలలయింది మరి అంత పెద్దవూరు కాకపోడం మూలాన, ఇల్లు తేలిగ్గా చవకలో దొరికింది.

నెలకంతా ఖర్చు ఇంటి అద్దెతోసహా వంద కూడా దాటలేదు వచ్చే ఎనిమిది వందలలో ఏడువందలు మిగులే! రెండు వందలు ఇంటికి పంపించాడు. నాలుగు నెలల నుంచి మిగిల్చినది రెండువేలు ఇలా నాలుగేళ్ళు కష్టపడితే చెల్లెళ్ళ పెళ్ళిళ్ళకు కట్నం ఇతర ఖర్చులు సమకూరుతాయి ఒకటి రెండు ప్రైవేట్లు వున్నాయి ముఖ్యంగా కొండ్రలావు గారింట్లో. ఆయన నెలకు యాభై ఇస్తాడు ఇంకో యాభై సంపాదిస్తే మిగిలిన ఖర్చులకు సరిపోతుంది "దిన దిన గండంగా గడిచిన రోజులు ఇక మర్చిపోవచ్చు" అనుకున్నాడు రఘురామ్మూర్తి పడిపోతున్నట్టున్న రేకులింట్లో నుండి తమ కుటుంబం ఇంకో మంచి ఇంట్లోకి మారచ్చు నాన్న తెచ్చే నూటఎనభై, తను పంపే రెండువందలతో, ఒకమాదిరిగా గడిచిపోతుంది. ఈ నాలుగేళ్ళలో. తమ్ముడి స్కూలు చదువు పూర్తవుతుంది పై చదువుకు ఈ కాలేజీలోనే చేర్పించవచ్చు

కంచంలో అన్నం వడ్డించుకుని, గబగబా తినిలేచాడు "బిజినెస్ ఆర్గనైజేషను, డైరీసబ్జక్టు" ఆసక్తికరంగా వుండేటట్టు ఎలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాడు. తలకు సీకాయతోంచి చిన్న పుల్లతో బొట్టు పెట్టుకుని. నల్లటి జుట్టు పక్క పాపిడి తీసి దువ్వాడు నీలం రంగు పాంటు, తెల్లచొక్కా వేసుకుని. చెప్పులేసుకుని బయలుదేరాడు ఆరోగ్యంగా వుండే రఘురామ్మూర్తి శుభ్రంగా కూడా వుండటంతో, ఆకర్షణీయంగా కూడా వుంటాడు కామర్సులో పోస్టుగ్రాడ్యుయేషన్ అయిన తర్వాత. అతికష్టం మీద, ఈ పల్లెటూరి కాలేజీలో లెక్చరర్‌గా వుద్యోగం దొరికింది

తలుపుతీసి బయటకు వస్తూ వుంటే శకుంతల కనిపించింది. "నమస్తే మాస్టారూ" అంది శకుంతల కొండ్రలావు కూతురు రఘురామ్మూర్తి సాయంత్రం పూట ఆమెకు "అకౌంటెన్సీ" ట్యూషను చెపుతూ వుంటాడు.

జడ తీసి, చేతితో త్రిప్పుతూ శకుంతల అంది "ఈరోజు ట్యూషన్ లేదు... మేమందరం ఇవాళ ఏటి పక్కన గుడి కెళుతున్నాం..." జడ కదలిపోయినట్టు జెడ హుషారుగా వూపేసి వయ్యారంగా వెళ్ళిపోయింది శకుంతల

ఆ రోజు శకుంతల ఏటి ప్రక్కన గుడికెళ్ళింది...ఒంటరిగా కాదు తన స్నేహితుడు సుధాకర్‌తో!

కాలేజీ కమిటీ మీటింగులో లెక్చరరు వుద్యోగాలకు వచ్చిన అయిదుగురు గురించి పూర్తి సమీక్ష జరిగింది మొదటివాడు ఆనందం. తనకి ఈ మాత్రం వుద్యోగం ఎక్కడైనా దొరుకుతుంది. కనీసం పదార్లుగు వందలు తక్కువ జీతం అయితే గాని రానన్నాడు

రెండు పరమేశ్వరరావు నాలుగయిదు కాలేజీలలో పనిచేశాడు ఎక్కడా నిలకడగా పని చేయలేదు కాలేజి మేనేజిమెంటుకి తలనొప్పిగా తయారయి సమస్యలు సృష్టించి. ఏదీ సవ్యంగా జరగనిచ్చేవాడుకాదు "ట్రబుల్ మేకర్స్"ని తీసుకోదలుచుకోలేదు మేనేజిమెంటు


మూడవవాడు వీరభద్రం పోస్టుగ్రాడ్యుయేషన్ సెకండ్ క్లాసులో పాసయ్యాడు "ఎక్స్‌ప్రెషను కాపబిలిటీ" లేదు. క్లాసును నిర్వహించగల సామర్థ్యం వున్నట్టులేదు

నాలుగవవాడు సుధాకర్. పోస్టుగ్రాడ్యుయేషను మంచి మార్కులతో ప్యాసయ్యాడు చురుకైనవాడు అయిదు- రఘురామ్మూర్తి సుధాకర్‌తో సమాన అర్హతలు కలవాడు రఘురామ్మూర్తి సెలక్షనులో కొండలావు పాత్ర చాలావుంది

సుధాకర్ ఆ వూరి వాడే కమిటీ మెంబర్లంతా సుధాకర్‌నే సెలక్టు చేశారు కొండలావు వ్యతిరేకించాడు "ఈ వూరి వాడైన సుధాకర్. అనవసర రాజకీయాల్లోదిగి చదువుమీద శ్రద్ధ చూపించడని వాదించాడు. కాని మిగిలిన కమిటీ మెంబర్లకిది రుచించలేదు

"సరే! మీ రన్నట్టు వద్దు...నేనన్నట్టు వద్దు రఘురామ్మూర్తికి ముందు అపాయింటు చేద్దాం. సుధాకర్‌ని "పేనల్"లో వుంచి. రఘురామ్మూర్తి సంతృప్తికరంగా తన విధులను నిర్వహించలేకపోతే అప్పుడు సుధాకర్ని తీసుకుందాం.' అని కొండ్రలావు సలహా ఇచ్చాడు. "మినిట్స్ ఆఫ్ ది మీటింగులో, సెలక్షను బోర్డు ప్రొసీడింగ్స్‌లోను ఇవి వ్రాసి అందరూ సంతకాలు పెట్టారు తన ఉద్యోగ నియామకంలో ఇంతకథ వుందని రఘురామ్మూర్తికి తెలియదు

బాత్రూములో చేరిన శకుంతల ఎంతకూ బయటికి రాలేదు. శకుంతల రాకకోసం, ఆమె తల్లి వంటఇంట్లో వేచివుంది. ఎంతకీ బయటకు రాకపోవడంతో తలుపు తోసింది తల్లి. స్పృహలేకుండా పడివుంది శకుంతల.




సుధాకర్‌ని కాదని తనకి ఉద్యోగం ఇవ్వడంలో కొండ్రలావు అంతర్యమేమిటో తర్వాత తెలిసింది.

సుధాకర్ అంటే కొండ్రలావుకి ప్రత్యేకమైన కోపం ఉండడానికి కారణం వుంది! అదే శకుంతలతో అతని స్నేహం. కొండ్రలావుకు అది ఇష్టం లేదు. అందుకే సుధాకర్ని హెచ్చరించాడు. రఘురామ్మూర్తికి ఉద్యోగం వచ్చేలా చేశాడు. ఆపైగా సుధాకర్‌ని త్రొక్కి వుంచాలనుకున్నాడు. కొండ్రలావుది నాగుపాము పగ అని సుధాకర్‌కి తెలుసు.

కొండ్రలావు చెప్పింది అక్షరాలా అమలుపరిచే ఇద్దరు రాక్షసులు, అతని ఉద్యోగంలో ఉన్నారు. మొహంమీది కత్తి గాటుతో, ఎర్రటి కళ్ళతో ఎప్పుడూ తాగినట్టుండేవాడు 'కోటి' సన్నగా దాకులా. సగం మూసుకుని ఉన్నట్టున్న కళ్ళు 'ధనియాలు' కొండ్రలావు విశ్వద్దర్శ్ని ఉపయోగించుకుని తన పనులు నెరవేర్చుకుంటూ ఉంటాడు.

ఎర్రటి కళ్ళ-'కోటి'ని చూసి, సగం కళ్ళు మూసుకున్నట్టున్న 'ధనియాలు'ను చూసి సుధాకర్‌కి ప్రాణాలమీద తీపి ఎక్కువైంది. శకుంతలను కలుసుకోవడం మానేశాడు సుధాకర్ - బహిరంగంగా...

* * *

ఏటివడ్డున గుళ్లో అంత సందడిగా లేదు. విశాలమైన ఆ గుడి ఆవరణలో ఒకళ్ళిద్దరు కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నారు. శకుంతల దేముడికి దండం పెట్టి బయటకు వచ్చి పరిశీలనగా చూసింది 'ధనియాలు'గాని 'కోటి'గాని దగ్గరలో లేరు. కొబ్బరిచెట్ల నీడలో తచ్చాడుతూ సుధాకర్... నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చింది శకుంతల.

"ఈ జన్మకు మన కలయిక అసంభవం సుధా! మా నాన్న చండ ప్రచండుడు. నీతో సంబంధానికి ఆయన వప్పుకోడు. లేనిపోని ఆశలు పెట్టుకుని ప్రాణాలమీదికి తెచ్చుకోకు" శకుంతల అంది.

"మనిషికి ఆశ చావదు తను చచ్చేవరకు. మన ఇద్దరం ఒకటయ్యే పథకం ఆలోచించాను తిరుగుండదు దానికి..." సుధాకర్ అన్నాడు

"ఏమిటో ఆ తిరుగులేని పథకం..."

సుధాకర్ చెప్పాడు, ఉలిక్కిపడి చూసింది శకుంతల.

"మన పథకంలో ఒక అమాయకుడి ప్రాణాలే పోవచ్చు" గాభరాగా అంది శకుంతల.

"ఇంతకంటే ఇంకోమార్గంలేదు...అయినైతే మన ప్లాను ఫలిస్తుంది. ఆయన నీకు ఇంటికి వచ్చి ప్రైవేటు చెబుతున్నాడు వయసులో వున్నాడు. పైగా అందంగా వుంటాడు ఎవరైనా ఇట్టే నమ్ముతారు పైగా ఆయన తప్పుకుంటే నేరా ఉద్యోగం చేరచ్చు. అది సెకండరి అనుకో" శకుంతల సుధాకర్ దగ్గర శెలవు తీసుకుంది. ఆలోచిస్తూ నడుస్తోంది ఇంటివైపు తమప్లాను ఫలితం ఎలా వుంటుందో?

* * *

బాత్రూములో చేరిన శకుంతల ఎంతకూ బయటికి రాలేదు. శకుంతల రాక కోసం. ఆమె తల్లి వంటఇంట్లో వేచివుంది ఎంతకీ బయటకు రాకపోవడంతో తలుపుతోసింది శకుంతల తల్లి లోపల స్పృహ లేకుండా అర్థనగ్నంగా పడివుంది శకుంతల. కంగారుగా శకుంతల ముఖంపై నీళ్ళు కొట్టింది. నెమ్మదిగా కళ్ళు తెరిచింది శకుంతల.

"ఏమైంది! శకుంతలా!" తల్లి ఆత్రుతగా అడిగింది.

"కళ్ళు తిరిగినాయమ్మా" బలహీనంగా అంది శకుంతల

"వాంతి అయ్యేట్టుగా వుంది"

సిగ్గుగా వక్షోజాల వైపు చూపుతూ "ఇక్కడ నొప్పి" అంది

అనేక ఆలోచనలు శకుంతల తల్లిలో.

శకుంతల పచ్చటి శరీరం, అర్థనగ్నంగా ఆమెముందు కొరడాతో కొట్టినట్టయింది ఆమెకు

"ఇలా ఎన్నాళ్ళనుంచి?" ఆమె గొంతులో తీవ్రత.

"నాలుగయిదు రోజులనుంచి" మూలుగుతోంది శకుంతల.

"నువ్వు నెల...నెలా...అవుతున్నావా?

"రెండు నెలలయింది..."

"ముదనష్టపు ముండా... కొంపముంచావు గదే!... ఎవడే వాడు?"

నెమ్మదిగా అంది శకుంతల.

"మా మేష్టారు...రఘురామ్మూర్తి...!

గోవులా వుండే రఘురామ్మూర్తి ఈపని చేశాడా? రాతిబొమ్మలా చూస్తూ వుండిపోయింది శకుంతల తల్లి హఠాత్తుగా ఒక విషయం గుర్తు వచ్చింది ఆమెకు.

ఈ విషయం భర్తకెలా చెప్పడం?

చెపితే కలిగే పరిణామాలేమిటి?



## ఇచ్చేద్దామా ?

"రవీ! మనం చాలా అదృష్టవంతులం. చూడు మనకు ఇల్లు బొమ్మలు, నాన్న... అన్నీ వున్నాయి. కానీ ఆ ఎదురింటి పిల్లల్ని చూడు ఒంట్రిడికూడా లేడు" అంది అన్నపూర్ణ.

"పాపం మన నాన్న నిచ్చేద్దామా..." అన్నాడు రవి అమాయకంగా

-కె. రాధాకిషన్‌రావు (భువనగిరి)

శకుంతల సమస్యేకన్నా, ఆ విషయం భర్తకెలా చెప్పాలా అనే సమస్య పెద్దదిగా కనిపిస్తోంది. ఇదవిన్న తర్వాత కొండలావులో కలిగే పైశాచికత్వం తలచుకుని ఆమెరక్తం గడ్డకట్టింది.

ఆమె చెప్పవలసిన అవసరం లేకుండానే శకుంతల సంగతి కొండల్రావుకు తెలిసిపోయింది. కొండల్రావుకే కాదు అందరికీ. వూరందరికీ తెలిసి పోయింది

* * *

కాఫీ త్రాగుతూ పడకకుర్చీలో కూర్చుని, పేపరు చదువుతూన్న కొండల్రావు పత్రిక మొదటి పేజీలో, బాక్సుకట్టిన ఐటమ్ చదివి అదిరిపడ్డాడు.

ఆ పత్రిక, అందరికన్నా ముందుంటుంది. ఏ రోజు వార్తలు ఆరోజే ప్రచురించడం గొప్పైతే, ఆపత్రిక రేపటివార్తలు ఇవ్వాళే ప్రచురిస్తుంది. ఎల్లుండి వచ్చే వార్తలకు "హింట్లు" ఇస్తుంది.

ఆ పత్రిక పేరు "ఇవ్వాళ"

## కంచే చేను మేస్తే!

"......మన విద్యాలయాల్లో పేరుకు పోయిన అవినీతిని అద్దం పట్టిచూపే ఒక సంఘటన ఇక్కడ తెలియవచ్చింది. స్థానిక కళాశాలలో బి కామ్. చదువుతున్న ఇంకా లోకం తెలియని అమాయకురాల్ని కామాంధుడైన ఒక లెక్చరర్ మోసగించిన వైనమిది. రఘురామ్మూర్తి అనే ఒకడు నాలుగు నెలల క్రితం ఈ కాలేజీలో చేరాడు బాగా చదువుకున్న వాడయినా, స్థానికుడిని కాదని ఇతనికి ఉద్యోగం ఇచ్చారు కాలేజీ కమిటీ వాళ్ళు. ఈ నీచుడి సెలక్షన్లో, కొండల్రావు అనే ప్రముఖ వ్యాపారస్తుడు, మోతుబరి, జిల్లా రాజకీయాల్లో ప్రముఖుడు, పాత ఎంతో


మొగుడే కావాలా ?

మొగుడే కావాలా ?

మొగుడే కావాలా ?

మొగుడే కావాలా?

"నువ్వో బిగ్ ఫూల్ వి. నువ్వేమన్నా నాకు మొదటి మగాడివా? ఒక వేళ నాకు తాళికట్టమని అడిగితే కట్టే గుండె ధైర్యం నీకుందా?" —అవంతి

మొగుడే కావాలా?

ఆంధ్రా హెరాల్డ్ రాబిన్స్ సరికొత్త డాషింగ్ సీరియల్

అతి త్వరలో



## పాపం!

వనజ, గిరిజ చాలా కాలం తర్వాత కలుసుకున్నారు.

"మీ అయన ఏం చేస్తారు" అడిగింది వనజ

"రెవిన్యూ డిపార్టుమెంటులో ఎల్. డి. సి. మరి మీ అయన?" అడిగింది గిరిజ.

"మావారు సెక్రెటేరియట్‌లో యు డి సి." అంది గర్వంగా వనజ.

"అయ్యో... అలాగా..." సానుభూతిగా అంది గిరిజ.

-కె రాధాకిషన్‌రావు (భువనగిరి)

---

పుంది. అయన సహృదయంతో చేసిన ఆ సహాయం ఈ దుర్మార్గపు లెక్చరర్ ఇంకో విధంగా ఉపయోగించుకున్నాడు. పసిడిబుగ్గల పాప శకుంతల. పట్టుమని పద్దెనిమిదేళ్ళు లేవు పాలుకారే యవ్వనంలో వున్న ఈ పిల్లను ఈ కిరాతకుడు కాటేశాడు. ఫలితంగా ఆమె వెం తప్పింది

ఈ సంఘటన గురించి దర్యాప్తు జరిపి లెక్చరర్ రూపంలో వున్న ఈ "రేపిస్టు"ని గట్టిగా శిక్షించాలని మా పత్రిక కోరుతోంది.

అన్యాయాలను ఎదిరించే మా పత్రికకు కొండంత బలం ప్రజాబలం. ప్రజలందరూ దీన్ని తీవ్రంగా ఖండించి ఇటువంటి పయోముఖ విషకుంభాలకు తగురీతిలో బుద్ధి చెప్పాలి"

* * *

"ఇవ్వాళ" పత్రికలో పడిందంటే అది దేశమంతటికి తెలుస్తుంది.

కొండ్రలావు మిగిలిన పత్రికలు కూడా చూశాడు.

"నేటివెలుగు"లో ఏమీలేదు. "ఆంధ్రగడ్డ"లో కూడా ఏమీలేదు.

అంతఃపురంలో జరిగే విషయాలు రాజుకన్న బయటవారికే ఎక్కువ తెలుస్తాయి.

వెలుగుతున్న చుట్ట బయటపారేసి, "శకుంతలా..." అని కేకవేస్తూ లోపలకెళ్ళాడు కొండ్రలావు

శకుంతల మంచంపైన పడుకుని వుంది. ఏదో పుపద్రవం జరుగబోతున్నదని శకుంతల తల్లి గ్రహించింది.

"అబ్బ అరవకండి! అది నిద్రపోతుంది... వంట్లో బాగాలేక రాత్రి నిద్రలేదు..."

వంట్లో బాగాలేదా?... వున్నట్టుండి ఏమైంది?"

శకుంతల తల్లికి ఏం చెప్పాలో తెలియలేదు ఆవిడను చూడగానే కొండలావుకు "ఇవ్వాళ"లో రాసింది నిజమేననిపించింది

"నీకుతెలిసే ఇదంతా నడుస్తోందన్నమాట" ఉరుములా వినిపించింది కొండ్రలావు కంఠం.

"ఈ పత్రికలో వీళ్ళు రాసింది నిజమేనా?"

నిశ్శబ్దంగా నిమ్మళంగా తలూపుతూ చెప్పింది శకుంతల తల్లి.

నాకూ మొన్ననే తెలిసింది. ఎలా చెప్పాలా అని ఆలోచిస్తూంటే..."

"అఘోరించలేకపోయావ్..." విసురుగా బయటకు వెళ్ళిపోయాడు కొండ్రలావు

కొండ్రలావు మెదడులో కత్తులు తళుక్కుమంటున్నాయని గ్రహించింది. నిద్రపోని శకుంతల చిన్నగా నవ్వుకుంది.

* * *

స్టాటిస్టిక్స్‌లో "రిగ్రెషన్ ఎనాలిసిస్" లో పాఠం తయారుచేసుకుంటున్నాడు రఘురామ్మూర్తి మరో వారంవరకు తను, ట్యూషనుకు రానక్కరలేదని కబురు పంపింది శకుంతల సన్నటి ఎండ వరండాలో పడుతోంది. సన్నగా పాడుకుంటున్నాడు రఘురామ్మూర్తి "ఇవ్వాళ" పేపరు పక్కనే వుంది. ఇంకా పేపరు చూడలేదు పూర్తిగా

సుధాకర్ పరుగెత్తుకుంటూ వస్తూ వుంటే ఆశ్చర్యంగా చూస్తూ, కుర్చీలోంచి లేచాడు రఘురామ్మూర్తి.

"మేష్టారూ!... గబగబ బట్టలు సర్దుకోండి. ప్రమాదం... ప్రాణాలకే ప్రమాదం... వాళ్ళు మిమ్మలను బలితీసుకుంటారు"

రఘురామ్మూర్తి ముఖంలో రంగులుమారాయి. రెండునిమిషాల్లో అంతా వివరించాడు సుధాకర్.

"ఇవ్వాళ" పేపరులో విషయం చూడగానే అయోమయంలో పడిపోయాడు.

ముఖంమీద కత్తిచార వున్న కోటి గురించి సగం కళ్ళతో చూసే "దనియాలు" గురించి చెప్పాడు సుధాకర్.

అయోమయస్థితిలో బట్టలు సర్దుకుని, మిగిలిన వస్తువులు ఎక్కడివక్కడే పడేసి వేగంగా రైలు స్టేషను వెళ్ళిపోయాడు రఘురామ్మూర్తి. ఇటు వంటప్పుడు తర్కం పనికిరాదు

రైలుకూతవేసి బయలుదేరే సమయానికి "కోటి" "ధనియాలు" రఘురామ్మూర్తి ఇంటికి చేరుకున్నారు. ఇంటికి వేసిన తాళంచూసి నిరాశగా అనుకున్నారు "దొంగనాయాలు! తప్పించుకున్నాడు లేపోతే, అడితల సొరకాయకోసినట్టు ఈకత్తితో కోసేసి వుందును"

రఘురామ్మూర్తి వెళ్ళిన మూడోరోజు, డాక్టరు దగ్గరకు తీసుకు వెడతానంటే వద్దంది శకుంతల.

"ని తెంపరితనం తగలడ! పెళ్ళి కాకుండానే ఇంటా వేమిటే ముండా!" అని తల్లి, తిడుతూ వుండే. నవ్వుతూ, చాప, దిండు తీసుకుని ఇంకో గదిలోకి వెళ్ళిపోయింది శకుంతల.

గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయింది శకుంతల తల్లి

* * *

"ఇవ్వాళ" పత్రికపై పరువు నష్టం దావా

---

మత్తు

-బి ఎస్ రాజు



వేస్తానని, దాన్ని నామరూపాలులేకుండా చేస్తానని. చక్కటి గుణపాఠం నేర్పుతానని, ఉగ్రుడై ఊగిపోయాడు కొండ్రలావు ఇది తన ప్రతిపక్షం వాళ్ళు చేసిన కుట్ర అని, తన కూతురు సీతలాగా పవిత్రమైనదనీ, ఈ పత్రికలు తమ సర్క్యులేషను పెంచుకోడం కోసం ఏదోదో రాసి, తనకు మనశ్శాంతి లేకుండా చేశాయని కేకలు పెట్టాడు

"ఇవ్వాళ" పత్రికాఫీసుకి వెళ్ళి ఎడిటరును కలుసుకున్నాడు.

"మీరు మా అమ్మాయి మీద రాసిన రాతల వల్ల. నా కొంప మునిగింది. ఇంత తెలిసిన ఆ పిల్లను ఎవరైనా వివాహం చేసుకుంటారా?" అని విసురుగా అడిగాడు.

"లోకంలో జరిగే అన్యాయాలను ఎదిరించి పోరాడడం మా పత్రిక లక్ష్యం మా న్యూస్ ఐటమ్‌లో మీ అమ్మాయి వైపే వాదించాం కదా" సమాధానం ఇచ్చాడు ఎడిటరు

"చెప్పడం చక్కగా చెప్పారు మీకు అన్యాయలూ. ఎదిరించడాలు కన్న మీ సర్క్యులేషను ముఖ్యం. ఏ ఆధారంతో మీరు దీన్ని ప్రచురించారు?"

"మీ అమ్మాయిని అన్యాయం చేసిన ఆ లెక్చరరు ఉద్యోగం మానేసి పారిపోయాడు కదా! ఇంతకన్న ఋజువు. ఆధారం ఏం కావాలి మా న్యూస్ ఐటమ్ కరక్ట్ అనడానికి. ఈ న్యూస్ మేం కలెక్టు చెయ్యలేదు ఎవరో తెచ్చి మా ఆఫీసులో ఇచ్చారు

ఇదిగో వాళ్ళిచ్చిన ఒరిజినల్ న్యూస్ ఐటమ్ వాళ్ళ సంతకాలు. వాళ్ళలో ఒకళ్ళ ఫొటో కూడా వుంది"

కొండ్రలావు చేతి వ్రాతలో వున్న న్యూస్ ఐటమ్ చదవాడు క్రింద సంతకాలు తెలియడం లేదు. పూరు...తనవూరే పేజీ త్రిప్పి ఫొటో చూశాడు. చురుక్కుమని మెరుపు మెరిసింది కొండలావు కళ్ళలో. రెండు క్షణాలు నిశ్చేష్టుడై చూస్తూ వుండిపోయాడు ఆ ఫొటో.

అది శకుంతలది!

* * *

తిరిగి వస్తున్న కొండ్రలావు మెదడు శరవేగంతో పని చేస్తూ వుంది.

తనమీద తనే ఎందుకు అబద్ధ ప్రచారం చేయించుకుంది శకుంతల? రఘు రామ్మూర్తి వెళ్ళిన మూడో రోజు తన రుగ్మత అంతా పోయి మామూలుగా ఎలా అయింది శకుంతల?

శకుంతలతో వెళ్ళిన ఆ రెండో మనిషెవరు?

* * *

ఈ సంఘటన జరిగింతర్వాత శకుంతల మళ్ళీ కాలేజీకి వెళ్ళలేదు

కొండలావు శకుంతల పెళ్ళిప్రయత్నాలు ప్రారంభిచాడు. "ఇవ్వాళ" పత్రికలో న్యూస్ ఐటమ్ కొండలా అడ్డంగా నిలబడుతోంది ఎక్కడికి వెళ్ళినా!

అటువంటి పరిస్థితులలో క్రొత్తగా రఘురామ్మూర్తి స్థానంలో చేరిన సుధాకర్, శకుంతలను వివాహం చేసుకుందుకు ముందుకువచ్చాడు.

అవసరం అసహ్యాన్ని కప్పిపుచ్చుతుంది సుధాకర్ అంటే అసహ్యించుకుని, శకుంతలతో అతడు స్నేహంగా వుండడం సహించని కొండ్రలావు ఈనాడు అతడ్ని అల్లుడిని చేసుకోడానికి ఆనందంగా వప్పుకున్నాడు.

శకుంతలతో సుధాకర్ పెళ్ళి అయింది. మరాండు "ఇవ్వాళ" పేపరులో మొదటిపేజీలో ఇలా వార్త పడింది.

## ఆదర్శ వివాహానికి మా ఆశీస్సులు

...గురుర్ బ్రహ్మ...గురుర్విష్ణు...గురు సాక్షాత్తు పరమేశ్వరః అన్న భక్తి భావం గురువంటే ఏనాడో పోయింది. గురువే స్వార్థంతో మోసంచేస్తే చిన్ననాటిస్నేహితుడు ముందుకువచ్చి ఆదుకున్నాడు. ఎంతో నిండు మనసుతో, ఆదర్శ భావాలు ఆచరణలో చూపుతూ, వాడిన ఒక పువ్వుకు పరిమళాన్ని చేకూర్చాడు. నవీన యువకుడు సుధాకర్ శకుంతలని వివాహమాడి.

ఈ నూతన దంపతులకు మా ఆశీస్సులు.

పేపరులో ప్రచురింపబడ్డ తమ ఫొటోను, న్యూస్ ఐటమ్‌ను చూసి, ఒకళ్ళనొకళ్ళు చూసుకుని నవ్వుకున్నారు. సుధాకర్–శకుంతలా.

"ఇవ్వాళ" పాఠకుల ఉత్తరాల శీర్షికలో రఘురామ్మూర్తి దుర్మార్గాన్ని దుమ్మెత్తిపోస్తూ ఘాటుగా ఉత్తరాలు ప్రచురింపబడుతున్నాయి.

కొండ్రలావుకు, శకుంతల సుధాకర్‌లు ఎలా తనను మోసగించింది, దానికి రఘురామ్మూర్తిని ఎలా వుపయోగించుకున్నదీ అర్థమయింది. ఆ క్షణంనుంచి, "కోటి"ని, "దనియాలు"ను–రఘురామ్మూర్తిని వెదికి పట్టుకుని, శిక్షించే పని నుండి తప్పించాడు.

ఏదో వూర్లో, అనామకుడిగా బతుకుతూ, మొహంమీద కత్తిగాటువున్న "కోటి"గాడి కోసం సగం కళ్ళతో క్రూరంగా చూసే "దనియాలు" కోసం. భయం భయంగా చూస్తూ రోజులు వెళ్ళతీసున్నాడు.

కామాంధుడు (?) రఘురామ్మూర్తి!
దుర్మార్గుడు (?) రఘురామ్మూర్తి!
కిరాతకుడు (?) రఘురామ్మూర్తి

రఘురామ్మూర్తిలాంటి వాళ్ళను, విచారణ లేకుండా వురితీయాలని, అటువంటి చీడపురుగులను సమాజం క్షమించకూడదని, వెల్లువలా ఉత్తరాలు వస్తూనేవున్నాయి ఆ పత్రికకు

* * *

హోరుమని శబ్దం చేస్తూ జలపాతం పడుతూ వుంటుంది. అడవిలో చెట్లకొమ్మలు, రెమ్మలు, ఆకులు దానిలో కొట్టుకుపోతూవుంటాయి. జలపాతం చూసి ఆనందిస్తున్న వాళ్ళకి వాటిగురించి వుంటుందా చింత! జలపాతం వెనకాల ఏముందో ఎవడికాక్కావాలి?

*



ధర్మం

ఓ బిచ్చగాడు బోర్డు ఇలా పెట్టాడు.

"ఇక్కడ ధర్మం పావలాకి తక్కువ స్వీకరింపబడదు"

తక్కువ కాలం వడ్డీకి అప్పు ఇవ్వబడును"

–శంకర్ (హైద్రాబాద్)

దర్శనం –ఉత్తమ్

